క్లుప్తంగా

బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

పెద్దఅడిశర్లపల్లి: దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బాలునాయక్‌కి మంత్రి వర్గంలో చోటు కల్పిస్తే గిరిజనుల అభివృద్ధితో పాటు వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ అభివృద్ధికి దోహదం జరుగుతుందన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

హాలియా: కిరాణ అండ్ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్, హాలియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం హాలియా పట్టణంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా చిట్టిప్రోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మంచుకొండ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వీరమల్ల రవి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా తేలప్రోలు శేఖర్, మంచుకొండ ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కొందూరు వెంకటేశ్వర్లు, బూర్గు కుమార్, కుంచకూరి శరత్‌తో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న దేవరకొండ ఎంపీపీ జాన్‌యాదవ్

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని పడమటిపల్లి గ్రామంలో బుధవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ ప్రారంభించి మాట్లాడారు. పెద్దఅడిశర్లపల్లి మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కిన్నెర యాదయ్య, ఎంపీటీసీ పల్లె పర్వతాలు, పల్లా రంగారెడ్డి, ధర్మా, భూపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, అంజనేయులు, కాటం గోవర్ధన్, కృష్ణయ్య, యాదయ్య, లింగయ్య, మధు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న చేయూత ఫౌండేషన్ సభ్యులు

డిండి: మండల కేంద్రానికి చెందిన చింతపల్లి ప్రసాద్ మంగళవారం మృతిచెందాడు. బుధవారం చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఏటి.కృష్ణ, పులిజాల రమేష్, గోవర్ధన్, బాలయ్య, శంకరయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

కొండమల్లేపల్లి: మండలంలోని కొత్తబావి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గుండాల వరలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం బేటీ బచావో–బేటీ పడావో పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం క్రాంతి, అంగన్‌వాడీ టీచర్ మావిళ్ల పద్మ, అరుణ, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల చోరీ

చింతపల్లి: మండల కేంద్రానికి సమీపంలోని పార్ బాయిల్డ్ మిల్లు ఎదురుగా ఉన్న ఓ వెంచర్‌లోకి కాంట్రాక్టర్ రోడ్డు పక్కనున్న ఖాళీ స్తంభాలను ట్రాక్టర్ ద్వారా తరలించుకొని వెళ్తుండగా విద్యుత్ అధికారులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్తంభాల ఏర్పాటుకు రైతులు, గ్రామాల్లోని విద్యుత్ సమస్యలు ఉన్న చోట విద్యుత్ అధికారులు స్తంభాలను ఖాళీ ప్రదేశాల్లో ఉంచారు. ఇదే అదునుగా భావించిన ఓ వెంచర్ నిర్వాహకుడు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై స్తంభాలను తరలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై విద్యుత్ ఏఈ మురళీ కృష్ణను వివరణ కోరగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సదరు కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అర్హులను ఓటర్లుగా నమోదు చేయాలి



మిర్యాలగూడ: దామరచర్లలో బీఎల్‌ఓలకు శిక్షణ ఇస్తున్న తహసీల్దార్ జవహర్‌లాల్



అడవిదేవులపల్లి: శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ లెవల్ ఆఫీసర్లు



డిండి: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ తిరుపతయ్య

మిర్యాలగూడ: మండలంలో అర్హత గల వ్యక్తులను ఓటర్లుగా నమోదు చేయాలని దామరచర్ల తహసీల్దార్ బాణవత్ జవహర్‌లాల్ అన్నారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిధిలోని ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, బీఎల్‌ఓ యాప్‌పై బీఎల్‌ఓలకు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని అన్నారు. బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు, తప్పులు లేకుండా ఓటరు జాబితాను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఖాదర్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు ధీరావత్ బాలు, గుడిపాటి కోటయ్య, జనార్దన్, గోవర్ధన్‌రెడ్డి, సైదిరెడ్డి, సిబ్బంది సావిత్రి, సుధాకర్, జానీ, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటరు నమోదును పకడ్బందీగా చేపట్టాలి

అడవిదేవులపల్లి: మరికొద్ది నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని మండల తహసిల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్స్(బీఎల్‌ఓ) సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలకు ప్రత్యేక ఓటరు నమోదు యాప్‌పై మాస్టర్ ట్రైనర్ అంబటి శ్రీను, వెంకట్‌రెడ్డి, సైదులు, రామచంద్రు అవగాహన కల్పించారు. యాప్‌లో కొత్త ఓటరు నమోదు, మరణించిన వారి ఓటర్ల తొలగింపు, ఓటర్ల జాబితాలో తప్పుల దిద్దుబాటు, పోలింగ్ స్టేషన్ కేటాయింపు తదితర అంశాలపై బీఎల్‌ఓలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, శ్రీనివాస్, ఆర్‌ఐ ఠాగూర్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓల పాత్ర కీలకం

డిండి: ఓటరు నమోదులో బీఎల్‌ఓల పాత్ర కీలకమని తహసీల్దార్ ఎస్. తిరుపతయ్య అన్నారు. బుధవారం డిండి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో బీఎల్‌ఓలకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ శ్రీనివాస్, శేఖర్, రాజశేఖర్ బీఎల్‌ఓలకు ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్. డ్యానియల్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్‌ఐ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లుగా భర్తీకాని కోఆప్షన్ పదవులు

- ఎదురుచూస్తున్న ఆశావహులు



మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీలో కోఆప్షన్ పదవుల భర్తీ కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. మున్సిపల్ పాలకమండలి కొలువుదీరి నాలుగేళ్లు అవుతున్నప్పటికీ కోఆప్షన్ సభ్యుల ఎన్నికను నేటి వరకు చేపట్టలేదు. మిర్యాలగూడ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. పాలక వర్గం కొలువుదీరిన 45 రోజుల్లో కోఆప్షన్ పదవుల భర్తీకి నోటిఫికేషన్ వేయాల్సి ఉండగా అసలు ఆ నోటిఫికేషన్ వచ్చిందా..? రాలేదా..? అనేది కూడా ఎవరికి తెలియకపోవడంతో ఆ పోస్టులు నేటి వరకు భర్తీ కాలేదు. అయితే ఈ పదవుల కోసం పలువురు ఆశావహులు కళ్లు కాయలే కాసేలా ఎదురుచూస్తున్నారు. జనరల్ కోఆప్షన్ పదవి కోసం గట్టిపోటీ ఉండగా మిగిలిన వాటికి ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నియామకం చేపట్టాల్సి ఉంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంతో ఈ ఏడాది అయినా కోప్షన్ పదవిలో కొనసాగేందుకు పలువురు ఆసక్తిని చూపుతున్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 మంది కౌన్సిలర్లకు గాను 27 మంది బీఆర్‌ఎస్, 18 మంది కాంగ్రెస్, ఒకటి సీపీఎం, ఒకటి బీజేపీ, ఒకటి ఇండిపెండెంట్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు, ఇండిపెండెంట్(కాంగ్రెస్ మద్దతు)తో గెలిచిన మరో కౌన్సిలర్ మృతి చెందాడు. బీఆర్‌ఎస్‌లో ముగ్గురు కౌన్సిలర్లు మృతి చెందడంతో ప్రస్తుతం వారి సంఖ్య 24కు చేరింది. ఇటీవల కాలంలో ఒకరు బీఆర్‌ఎస్ నుంచి, మరొకరు సీపీఎం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన విషయం విధితమే. పాలక మండలి గడువు మరో ఏడాది మాత్రమే ఉండటంతో పాటు ప్రభుత్వం మారడంతో ఈ పరిస్థితుల్లో కో ఆప్షన్ పదవులను భర్తీ చేస్తారా..? చేయరా..? అనే దానిపై చర్చ సాగుతోంది.

నలుగురికి అవకాశం..

నూతన మున్సిపాలిటీ చట్టం ప్రకారం మున్సిపాలిటీలో నలుగురు కోఆప్షన్ సభ్యులను నియమించుకునే అవకాశం ఉంది. మున్సిపాలిటీపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నవారికి అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ నాలుగు పోస్టుల్లో ఇద్దరు మైనార్టీలు, ఒకరు క్రిస్టియన్ మైనార్టీ, మరొకటి జనరల్ నుంచి ఎన్నుకోవాల్సి ఉంటుంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోఆప్షన్ పదవుల కోసం ఆశపడి భగపడినవారు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో వారిలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

మహాలక్ష్మి పథకాన్ని సవరించాలని వినతి



తహసీల్దార్ జయశ్రీకి వినతి పత్రం అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నేతలు

హాలియా: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని సవరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు బుధవారం ఆ పార్టీ అనుముల మండల కన్వీనర్ మామిడి రవి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ జయశ్రీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఆటో కార్మికుల గురించి ప్రభుత్వం మరోమారు ఆలోచించి మహాలక్ష్మి పథకాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సైదయ్య(జగన్), తిరుమలగిరి మండల ఇన్‌చార్జి గోవర్ధన్, నాయకులు రమేష్, లక్ష్మణ్, వంశీ, చింటూ, సాయి, మని, చంటి తదితరులు ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీఓ విచారణ



గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ నరసింహారావు

కొండమల్లేపల్లి: మండలంలోని దోనియాల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగినట్లు గ్రామానికి చెందిన ఎలిమినేటి కాశయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం డీఎల్‌పీఓ నరసింహారావు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ విచారణలో భాగంగా 20 రికార్డులను డీఎల్‌పీఓ తనతోనే పాటు తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే గతంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా సమగ్ర దర్యాప్తు జరపకపోవడంతోనే మరోసారి నిధుల దుర్వినియోగంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఎలిమినేటి కాశయ్య పేర్కొన్నారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు డీఎల్‌పీఓ తెలిపారు. వారి వెంట గ్రామ కార్యదర్శి కోటేశ్, సీసీ ఖాజా, ఎంపీఓ నీలిమ తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రైస్ బ్యాగులు అందజేసిన నిర్వాహకులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల ఇండోర్ స్టేడియంలో నల్లగొండ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సహకారంతో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో బాలికల గ్రూప్ విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు బంగారు పతకం సాధించగా.. బాలుర సింగిల్స్ విభాగంలో శశాంక్ బంగారు పతకాన్ని అందుకున్నాడు. బాలికల విభాగంలో జి. చందన. పి. వెంకటసాయి, వైష్ణవి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సూర్య రైస్ ఇండస్ట్రీస్ వారు రైస్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసుదేవారావు, నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ టి. ప్రశాంత్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. అంజయ్య, మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. నవీన్, జిల్లా కోచ్ రామకృష్ణ తదితరులున్నారు.

పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపించాలి



డీపీఓ ప్రతాప్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న వార్డు మెంబర్ ధర్మవతి

మిర్యాలగూడ: మండలంలోని అవంతీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి మదన్‌మోహన్ అవినీతిపై విచారణ చేపట్టాలని 9వ వార్డు మెంబర్ చల్లా ధర్మవతి డీపీఓ ప్రతాప్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం అవంతీపురం గ్రామ పంచాయతీలో రికార్డుల ఇన్‌స్పెక్షన్‌కు వచ్చిన డీపీఓను ఆయన కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ధర్మవతి మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న 400 గజాల ప్రభుత్వ భూమిని జేసీబీతో చదును చేయించి తన బంధువుల పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని అన్నారు. ఆ భూమిని కొద్దిరోజుల క్రితం రూ.14లక్షలకు విక్రయించాడని పేర్కొన్నారు. అదేవిధంగా తమ నాలుగు నెలల జీతాన్ని పంచాయతీ కార్యదర్శి మదన్‌మోహన్ తన సొంత అకౌంట్‌లో వేసుకుని ఇబ్బందులకు గురి చేశాడని పంచాయతీ సిబ్బంది ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు.

సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి

పెద్దఅడిశర్లపల్లి: ఈ నెల 26న జరగనున్న సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై వ్యవస్థాపక దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యనాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనొద్దీన్, పోలే వెంకటయ్య, జయరాములు, పాండురంగారెడ్డి, రామస్వామి, వెంకటేశ్వర్‌రెడ్డి, అచ్చయ్య, వెంకట్రాములు తదితరులున్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

పెద్దఅడిశర్లపల్లి: దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 67వ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో భాగంగా బుధవారం కబడ్డీ పోటీలను దేవరకొండ స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌పీటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ పట్టణంలో క్రీడాకారుల కోసం ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జాలా నర్సింహారెడ్డి, ఎంపీపీలు పార్వతి, దూదిపాల రేఖ, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసుదేవరావు, ఎంఈఓ మాతృనాయక్, హెచ్‌ఎం మంజుల, నారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సత్యం, క్రాంతి, పీఈటీలు చంద్రయ్య, ఇద్దయ్య, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



పెద్దఅడిశర్లపల్లి: అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న మాలధారులు



అడవిదేవులపల్లి: ఆంజనేయస్వామి పడి పూజలో పాల్గొన్న భక్తులు

పెద్దఅడిశర్లపల్లి: మండంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద గల శ్రీసాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో బుధవారం శబరి గిరీశ భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. అనంతరం మాలధారులు, భక్తులకు అల్పాహారం పెట్టారు. కార్యక్రమంలో గురుస్వాములు యాదగిరి, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్, నాగార్జున, అమరేందర్‌రెడ్డి, రాజు, నారాయణరెడ్డి, రవి, చిన్నపురెడ్డి, నాగయ్య, అంజిరెడ్డి, జాన్‌రెడ్డి తదితరులున్నారు.

ఆంజనేయస్వామి పడి పూజ

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి ఆంజనేయస్వామి పడి పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి అభిషేకాలు చేశారు. ఈ పడి పూజకు ఆంజనేయస్వామి మాలధారులు పెద్దఎత్తున వచ్చారు. కార్యక్రమంలో మాచర్ల నాగరాజు–శివకుమారీ, పులుకూరి పెద్ద సైదమ్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న వెంకటేశం

మర్రిగూడ: ఉపాధ్యాయుల సమస్యలను నూతన ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంజేఆర్ బీఈడీ కళాశాలలో సంఘం జిల్లా కార్యదర్శి కాసిరెడ్డి కృష్ణారెడ్డి, గ్యార నరసింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశం మాట్లాడుతూ ఆగిపోయిన బదిలీలు, ప్రమోషన్లు, ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులతోపాటు పీఆర్‌సీ విడుదల చేయాలన్నారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పి.పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాస్‌రావు, పి.స్వప్న, కోశాధికారిగా బి.యాదయ్య, జిల్లా ప్రతినిధులుగా జనార్దన్, వాసుదేవరావు, సుందరయ్య, దీవంత, మీనాకుమారి, విజయలక్ష్మీ, ఉపేందర్, రామకృష్ణ ఎన్నికయ్యారు.

ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం



నిడమనూరులో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్న అధికారులు

నిడమనూరు: మండల కేంద్రంలో 13వ విడత సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం(ప్రజావేదిక)ను బుధవారం డీఆర్‌డీఏ ఏపీడీ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిడమనూరు మండలంలోని అన్ని గ్రామాల్లో 13వ విడత సోషల్ ఆడిట్ నిర్వహించిన పనులకు సంబంధించి ఈ ఓపెన్ ఫోరంలో చర్చించారు. మొత్తం రూ.6,58,87,767 పనులు చేపట్టగా.. ఇందులో రూ.5,04,12,845 కూలీలకు వేతనాల రూపంలో ఇచ్చినట్లు, మిగిలిన రూ.1,54,74,922 మెటీరియల్ కోసం చెల్లించినట్లు తెలిపారు. కాగా ఈ ఓపెన్ ఫోరంలో ఎవరిపైనా ఎలాంటి చర్యలకు అధికారులు సిఫారసు చేయలేదు. ఎంపీపీ బొల్లం జయమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీపీఓ వేణుగోపాలచారి, అంబుడ్స్‌మెన్ ఎండీ గౌరి, పీఓ ప్రసాద్, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



ఎమ్మార్పీఎస్–దండోరా నాయకులను సన్మానిస్తున్న నేతలు

మిర్యాలగూడ టౌన్: ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్–దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజీ సైదులు మాదిగ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్–దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య నాయకత్వంలో జరిగే ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై బిల్లు పెట్టి ఆమోదించాలన్నారు. అనంతరం సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అడవిదేవులపల్లి మండలానికి చెందిన బొజ్జ అశోక్‌ను నియమించి ఆయనకు నియమక పత్రం అందజేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు నూకపంగ కాశయ్య, కందుల పెద్ద సైదులు, కలకొండ సత్యం, అందుగుల లక్ష్మణ్, ఇంద్రపల్లి శ్రీనివాస్, వల్లపుదాసు కిరణ్. బలుమూరి పాల్, రావులపాటి సైదులు, పరంగి రంజిత్, ఆదిమళ్ల నగేష్, చిలుముల పరమేష్, వస్కుల మధు, రవీందర్ తదితరులున్నారు.

సంత్ గాడ్గే జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించాలి



సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్: ఆధ్యాత్మికవాది, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ గురువు సంత్ గాడ్గే బాబా వర్ధంతి, జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాసాని గిరి, సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు జానపాటి రవి, సలికలపురం యాదగిరి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా 67వ వర్ధంతిని మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. సంత్ గాడ్గే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాసాని గిరి మాట్లాడుతూ.. సాంఘిక దురాచారాలు, పరిశుభ్రత గురించి ప్రజల్లో చైతన్యం కలిగించిన గొప్ప వ్యక్తి సంత్ గాడ్గే బాబా అని అన్నారు. కార్యక్రమంలో సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్, ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, కోయిలకొండ నారాయణ, పగిళ్ల కల్యాణ్, సైదులు, మాతంగి శివ, మహేష్, శివాజీ, ప్రకాశ్, హరి, సదారందా, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

పరిశ్రమ విస్తరణ నిలిపివేయాలని వినతి

చిట్యాల: మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ పంచాయతీ శివారులోని ఎంపీఎల్ ఐరన్ పరిశ్రమ విస్తరణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన దేశబోయిన నర్సింహ బుధవారం చిట్యాల డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నర్సింహ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఐరన్ పరిశ్రమతో వెలిమినేడు, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు గ్రామాల్లో తీవ్ర వాయు, జల కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపర్చేలా బోధించాలి

నిడమనూరు: విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. నిడమనూరు మండల పరిధిలోని తుమ్మడం, మారుతివారిగూడెంలోని ప్రాథమిక పాఠశాలలతో పాటు నిడమనూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు.



నిడమనూరు కేజీబీవీలో బాలికను ప్రశ్న అడుగుతున్న ఎంఈఓ బాలునాయక్